TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 153 బుధవారం 27-05-2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 8 వెల 3 /-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

## గోదావరిలోకి పరిశ్రమ వ్యర్థాలు.. డిప్యూటీ సీఎం పవన్ ఆగ్రహం

### పర్యటనలో మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

- గోదావరిలో పరిశ్రమ వ్యర్థాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం
- వెంకటనగరం వద్ద ఆంధ్రాపేపర్ మిల్స్ ప్రాంతాన్ని పరిశీలించిన పవన్
- గోదావరిలోకి నేరుగా కలుస్తున్న కాలుష్య వ్యర్థాలు గుర్తింపు
- కలుషిత నీటి నమూనాలు సేకరించి పరీక్షలకు ఆదేశం
- వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచన
- గోదావరి కాలుష్య నివారణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు ప్రకటన



రాజమహేంద్రవరం: పవిత్ర గోదావరిలో కాలుష్య నివారణకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. తూర్పుగోదావరి జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా వెంకటనగరం వద్ద ఆంధ్రాపేపర్ మిల్స్ కాలుష్య వ్యర్థాలు గోదావరిలో కలిసే ప్రాంతాన్ని పరిశీలించారు. పరిశ్రమ వ్యర్థాలు నేరుగా గోదావరిలో కలుస్తుండటంపై డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కలుషిత నీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపాలని అధికారులను ఆదేశించారు. వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని, ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గోదావరి కాలుష్య నివారణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు పవన్ ఇప్పటికే ప్రకటించారు. డిప్యూటీ సీఎం వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, స్థానిక ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు ఉన్నారు. పేజి 2లో ▶

## దేశంలోకి చొరబాట్లు..

### అక్రమ వలసదారులపై ఉన్నతస్థాయి కమిటీ





అక్రమ వలసలు, ఇతర కారణాల వల్ల దేశంలో చోటుచేసుకుంటున్న అసహజ జనాభా మార్పుల ను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిపై దర్యాప్తు జరిపేందుకు ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశామన్నారు. పేజి 2లో ▶

- అక్రమ వలసలు, చొరబాట్లపై కేంద్రం కీలక చర్యలు
- జనాభా మార్పులపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాష్ నావోలేకర్‌కు కమిటీ బాధ్యతలు
- సభ్యులుగా దుర్గా శంకర్ మిశ్రా, బాలాజీ శ్రీవాస్తవ, డా. షమికా రవి
- దేశ భద్రత, సార్వభౌమత్వానికి జనాభా మార్పులు సవాల్: అమిత్ షా
- మత, సామాజిక వర్గాల జనాభా మార్పులపై సమగ్ర అధ్యయనం
- అక్రమ చొరబాట్ల నివారణలో రాష్ట్రాలు సహకరించాలని కేంద్రం పిలుపు

## జగన్ కుటుంబ రాజకీయాలన్నీ రక్త మాంసాలతో నిండినవే: ఎమ్మెల్సీ భూమిరెడ్డి



అమరావతి: జగన్ కుటుంబ రాజకీయాలన్నీ రక్త మాంసాలతో నిండినవేనని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రిటీష్ వాళ్లకు సాయం చేసిన చరిత్ర వైఎస్ కుటుంబానిదని దుయ్యబట్టారు. స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో బ్రిటీష్ వాళ్లకు జగన్ కుటుంబం ఆహారం సరఫరా చేసిందని తెలిపారు. బ్రిటీష్ వాళ్ల మన్ననల కోసం దేశ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా పనిచేశారని రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. రాజారెడ్డి బ్రిటీష్ సైన్యంలో చేరి వారి కోసం పనిచేయలేదని చెప్పే ధైర్యం జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. మంగపేట ముగ్గురాయి గనుల కోసం వెంకటనరసయ్యను జగన్ కుటుంబం హత్య చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చే వరకూ రాజారెడ్డి దేశాలు పట్టుకుని తప్పించుకుని తిరిగాడని మండిపడ్డారు. హత్య చేయించటంతో పాటు చేసిన వారికి సుపారీ చెల్లించకుండా మోసం చేసిన చరిత్ర వైఎస్‌దని భూమిరెడ్డి ఆక్షేపించారు. ఇంత ఘన చరిత్ర కుటుంబ నేపథ్యం ఉన్న జగన్.. శాంతి కాముకుడిగా మాట్లాడటం విడ్డూరమని ఎద్దేవా చేశారు.

## ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'



సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు

భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా-శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు.

2లో

## మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

- సంపద సృష్టించే శక్తిగా మహిళలకు ప్రోత్సాహం
- సఖీ నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించిన సీతక్క



2లో



2లో

## రూ.వెయ్యి కోట్ల స్కామ్..

### ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు: హరీశ్‌రావు



- రూ.వెయ్యి కోట్ల భూ స్కామ్ జరిగిందని హరీశ్‌రావు ఆరోపణ
- పెద్దషాపూర్‌లో 170 ఎకరాల ప్రభుత్వ భూమి ప్రైవేటుకు కట్టబెట్టారన్న విమర్శ
- ఆర్డీవో నివేదికకు విరుద్ధంగా తహసీల్దార్ పట్టా భూమిగా నమోదు చేశారన్న ఆరోపణ
- తహసీల్దార్‌ను బదిలీ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు
- భూభారతిలో రాత్రికి రాత్రే ఎంట్రీలు చేశారని ఆరోపణ

మిగతాది 2లో

## నరహరి లొంగుబాటు..

### మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ: డీజీపీ సీవీ ఆనంద్



మిగతాది 2లో

## శిరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

### ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవెగౌడ వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు



మిగతాది 2లో

# సంపాదకీయం

## ఆదివాసీలను గౌరవించే సంక్షేమం కావాలి!

ఇటీవల ఒడిశాలో వెలుగుచూసిన ఒక దిగ్భ్రాంతికర సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. జితు ముండా అనే వృద్ధ ఆదివాసీ మరణించిన తన సోదరి ఖాతాలోని కొద్దిపాటి డబ్బు కోసం చివరకు ఆమె అస్థిపంజరాన్ని బ్యాంకు దాకా తీసుకురావాల్సి వచ్చింది. పైకి ఇది సాధారణ బ్యాంకింగ్ సమస్యలా కనిపించినా, వాస్తవానికి ఇది చాలా పెద్ద సంక్షోభానికి సంకేతం. నెలల తరబడి మరణ ధ్రువీకరణ పత్రం రాకపోవడం; ఆధార్ లేకపోవడం వల్ల రేషన్ లభించకపోవడం, వృద్ధాప్య పింఛన్ రాకపోవడం; అడుగడుగునా తమ పేదరికాన్ని, అర్హతను నిరూపించుకోవాల్సిన ఒత్తిడి -- ఇవన్నీ కలిసి ఆయన కనీస మానవ గౌరవాన్ని పక్కనపెట్టి వ్యవస్థ ముందుకు రావాల్సిన దయనీయ పరిస్థితిని సృష్టించాయి. ఈ సంక్షోభానికి పరిష్కారం ఆదివాసీలకు హక్కుల ఆధారిత, సార్వత్రిక (యూనివర్సల్) సామాజిక రక్షణను హామీ ఇవ్వడంలోనే ఉంది.

సామాజిక సంక్షేమ పథకాల అమలులో రెండు ప్రధానమైన విధానాలు: 'లక్షిత విధానం' (ఖుతీస్త్రవ్ఱఅస్త్ర) జం 'సార్వత్రిక విధానం' (ఖఅఱజవతీఖ్రీఓఎ) ఉదాహరణకు వృద్ధాప్య పింఛన్లనే తీసుకుంటే-- 'లక్షిత విధానం'లో 60 ఏళ్లు దాటిన వారిని గుర్తించాక, ప్రభుత్వ డేటాబేస్‌ల ద్వారా వారి ఆర్థిక స్థితిని అంచనా వేస్తారు. ఆదాయపు పన్ను, ఎక్కువ భూమి, నాలుగు చక్రాల వాహనాలు వంటి సంపద సూచికలు లేనివారిని మాత్రమే అర్హులుగా ఎంపిక చేస్తారు. దీనికి భిన్నమైనది 'సార్వత్రిక విధానం'. ఇందులో ప్రభుత్వం 60 ఏళ్లు దాటిన ప్రతి పౌరుడికి బేషరతుగా పింఛన్ అందిస్తుంది. పౌరులందరినీ సామాజిక భద్రతా పరిధిలోకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యం.

ప్రస్తుతం చాలా పథకాలు 'పేదరిక ఆధారిత లక్షిత విధానం' (ూశీజవతీఎ ుఖతీస్త్రవ్ఱఅస్త్ర)పైనే ఆధారపడి నడుస్తున్నాయి. ప్రభుత్వాలు దీనిని 'పరిపాలనా సామర్థ్యం' పేరుతో సమర్థిస్తుంటాయి. నిధుల లీకేజీలు తగ్గించి, ప్రభుత్వ సహాయాన్ని అర్హులుగా గుర్తించిన వర్గాలకే పరిమితం చేయాలనేది వారి వాదన. ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థలు కూడా ఈ విధానాలను ప్రోత్సహిస్తున్నాయి. ప్రభుత్వ సహాయం 'అర్హులకే' పరిమితం కావాలని భావించే సమాజంలోని ప్రభావశీల వర్గాలు కూడా ఈ లక్షిత విధానాలకే మద్దతు ఇస్తున్నాయి. సిద్ధాంతపరంగా చూస్తే ఈ 'టార్గెటింగ్' విధానం సరైనదిగానే అనిపించవచ్చు. కానీ ఆచరణలో అది చాలా సంక్లిష్టమైన, భారీ పరిపాలనా యంత్రాంగంగా మారుతోంది. ఎందుకంటే 'నిజమైన పేదలు' ఎవరో గుర్తించడానికి ప్రభుత్వాలు ఇప్పుడు విస్తృతమైన డేటాబేస్‌లు, ఆధార్ అనుసంధానం, బ్యాంక్ లింకింగ్, భూమి రికార్డులు, మొబైల్ నంబర్లు, డిజిటల్ ధ్రువీకరణ వంటి వ్యవస్థలపై ఆధారపడుతున్నాయి. ఫలితంగా సంక్షేమ వ్యవస్థలు ప్రజలకు సహాయం చేసేవిగా కాకుండా, డిజిటల్ ధ్రువీకరణ, అర్హత తనిఖీలపై అధికంగా ఆధారపడే యంత్రాంగాలుగా మారిపోతున్నాయి.ప్రభుత్వాలు టార్గెటింగ్‌ను డబ్బు ఆదా చేసే విధానంగా చూపిస్తుంటాయి. కానీ ఈ భారీ డిజిటల్ డేటాబేస్‌ల నిర్మాణం, నిర్వహణ, ధ్రువీకరణ వ్యవస్థలు, సాఫ్ట్‌వేర్ మౌలిక వసతులపై ప్రజాధనం ఎంత ఖర్చవుతోందో చాలా అరుదుగా చర్చకు వస్తుంది. అంతకంటే ముఖ్యంగా, ఈ క్రమంలో ప్రజలు భరిస్తున్న ఖర్చులు పూర్తిగా కనిపించకుండా పోతున్నాయి. ఆధార్ కేంద్రాలకు ప్రయాణాలు, కోల్పోయే కూలి, ఆహార ఖర్చులు, మధ్యవర్తులకు చెల్లింపులు -- ఇవన్నీ పేద కుటుంబాల భుజాలపై అదనపు భారంగా మారుతున్నాయి.దీనికి భిన్నంగా, 'యూనివర్సల్' విధానం చాలా సరళమైనది. ఇందులో వ్యవస్థ ప్రధాన లక్ష్యం ప్రజలను వడపోసి తొలగించడం కాదు; అందరినీ రక్షణ పరిధిలోకి తీసుకురావడం. ముఖ్యంగా చారిత్రకంగా వెనుకబడిన సమాజాల విషయంలో, ఈ సార్వత్రిక విధానం మరింత న్యాయసమ్మతమైనది.

సాధారణ ప్రజలకే ఈ వ్యవస్థలు ఇంత క్లిష్టంగా మారుతుంటే, ఆదివాసీ సమాజాల విషయంలో పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోంది. ఎందుకంటే ప్రతి వ్యక్తికి స్థిరమైన డాక్యుమెంట్లు, బ్యాంక్ ఖాతాలు, ఇంటర్నెట్, మొబైల్ కనెక్టివిటీ ఉన్నాయనే ఊహతో డిజిటల్ వ్యవస్థలు పనిచేస్తాయి. కానీ ఆదివాసీల జీవిత వాస్తవాలు చాలా భిన్నంగా ఉంటాయి.

గతంలో ఆదివాసీ సంక్షేమం అనగానే షెడ్యూల్డ్ ఏరియాలు, అడవులు, భూమితో ముడిపడి ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. వలసలు, పట్టణీకరణ, సంప్రదాయ జీవనాధారాలు దెబ్బతినడం, ఉపాధి మార్గాలు మారడం -- ఇవన్నీ కలిసి ఆదివాసీల జీవన భౌగోళికతను మార్చేశాయి. చాలామంది ఆదివాసీలు ఇప్పుడు షెడ్యూల్డ్ ఏరియాలకు వెలుపల, పట్టణాల అంచుల్లో లేదా అనధికారిక కాలనీల్లో అస్థిర జీవితం గడుపుతున్నారు. ఈ మార్పు కేవలం నివాస ప్రాంతాల మార్పుగానే కాక, సంక్షేమ వ్యవస్థలతో వారి సంబంధాన్నే సంక్లిష్టంగా మార్చుతోంది. ప్రస్తుతం అమలవుతున్న 'పేదరిక ఆధారిత లక్షిత విధానాలు' స్థిరమైన చిరునామాలు, భూమి రికార్డులు, ఆధార్ అనుసంధానం, బ్యాంక్ ఖాతాలు వంటి డాక్యుమెంటేషన్‌పై అధికంగా ఆధారపడుతున్నాయి. కానీ వలసలు, అస్థిర జీవన పరిస్థితులు, బలహీనమైన పరిపాలనా గుర్తింపుల కారణంగా అనేక ఆదివాసీ కుటుంబాలకు ఈ డాక్యుమెంట్లను సమకూర్చుకోవడమే కష్టంగా మారుతోంది.

ప్రత్యేకంగా యానాది, చెంచు వంటి సమాజాల విషయంలో ఈ సమస్య మరింత తీవ్రమైంది. భూమి, స్థిరమైన ఉపాధి లేకుండా, చెత్త ఏరుకోవడం వంటి అసురక్షిత పనులపై ఆధారపడుతున్న అనేక కుటుంబాలు ప్రభుత్వం ఊహిస్తున్న 'స్థిరమైన పేద కుటుంబం' అనే పరిపాలనా నమూనాలో సరిపోవడం లేదు. ఫలితంగా, అత్యంత అసురక్షిత పరిస్థితుల్లో ఉన్నవారే సంక్షేమ వ్యవస్థలకు దూరమవుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో 'టార్గెటింగ్' కంటే 'యూనివర్సాలిటీ' మరింత కీలకం. సంక్షేమం అనేది భౌగోళికతను కాదు, మనిషిని అనుసరించాలి. ఆదివాసీల హక్కులు వారు ఎక్కడ నివసిస్తున్నారనే దానిపై ఆధారపడి అదృశ్యం కాకూడదు.

# మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి

మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

# వెలుగుమట్ల భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి: కవిత

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరినట్లు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత తెలిపారు. లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. వెలుగుమట్లతో పాటు వికారాబాద్ జిల్లా కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి గవర్నర్‌ను కలిశామని చెప్పారు.

వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరామన్నారు. కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు తదితర సమస్యలపై బాధితులతో కలిసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయం జరగకపోతే మళ్లీ పోరాట బాట పడతామని కవిత చెప్పారు.

# కర్ణాటక సీఎం మార్పు వార్తలు.. కాంగ్రెస్ క్లారిటీ

కర్ణాటక లో ముఖ్యమంత్రి మార్పుపై వస్తున్న వార్తలను కాంగ్రెస్ అధిష్ఠానం ఖండించింది. అవన్నీ ఊహాగానాలేనని తెలిపింది. దిల్లీలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లతో పార్టీ అధిష్ఠానం మంతనాలు నిర్వహించింది. అనంతరం కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. రాజ్యసభ ఎన్నికలపైనే తమ చర్చ సాగిందని, మరే విషయాన్ని చర్చించలేదని అన్నారు.



నాయకత్వ మార్పుపై తప్పుడు వార్తలు, ఊహాగానాలు ప్రచారం చేయొద్దని సూచించారు. అయితే పార్టీ మీటింగ్‌లో సీఎం పదవి నుంచి తప్పుకోవాలని కాంగ్రెస్ పెద్దలు సిద్ధరామయ్య కు సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాజ్యసభ ద్వారా జాతీయ రాజకీయాల్లోకి వస్తే.. దిల్లీలో మరింత పెద్ద స్థానం ఇస్తామని పేర్కొన్నట్లు తెలిపాయి. ఇతర విషయాలు, పార్టీ సమస్యలు తాము చూసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలో రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే సభ్యత్వం ముగియనుండడంతో ఆయన స్థానంలో సిద్ధూను రాజ్యసభకు పంపే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ విషయంపై సిద్ధరామయ్య తన నిర్ణయాన్ని ఇంకా వెలువరించలేదని పేర్కొన్నాయి.

# టేకాఫ్ వేళ విమానంలో పొగలు.. ప్రయాణికుల బెంబేలు!

బెంగళూరు విమానాశ్రయంలో ఇండిగో విమానంలో పొగలు వచ్చిన ఘటన ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తించింది. మంగళవారం సాయంత్రం బెంగళూరు నుంచి చెన్నైకి వెళ్లేందుకు టేకాఫ్ కోసం సిద్ధమవుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో విమానాన్ని నిలిపివేసి.. అందులోని 230 మంది ప్రయాణికులను అత్యవసర ద్వారాల గుండా సురక్షితంగా కిందికి దించేశారు. ఈ ఘటనకు దారితీసిన కారణాలు తెలియాల్సి ఉంది.




ఈ పరిణామంపై ఇండిగో స్పందించింది. పొగను గుర్తించిన వెంటనే ప్రయాణికుల భద్రత దృష్ట్యా వారందర్నీ ఖాళీ చేయించామని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది క్షేమంగా ఉన్నారని, వారిని టెర్మినల్‌కు తరలించామని పేర్కొంది. అనంతరం ప్రత్యామ్నాయ విమానం ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

## పర్యాటక ప్రాంతాలను సందర్శించండి - ఉద్యోగులకు ప్రభుత్వం ఆదేశం

బిహార్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులంతా కుటుంబంతో కలిసి ప్రతి మూడు నెలలకోసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రదేశాలను సందర్శించాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆయా ప్రదేశాలను ఎలా అభివృద్ధి చేయాలనే విషయంపై నివేదికలు సమర్పించాలని స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి అన్ని శాఖాధిపతులు, కలెక్టర్లు, ఎస్పీలు సహా ఆయా విభాగాలకు ఇటీవల లేఖ రాసింది.కుటుంబాలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కనీసం రెండు రోజులు (శుక్ర, శని వారాల్లో) పర్యాటక ప్రదేశాలు సందర్శించాలని అందులో పేర్కొంది. కనీసం మూడు ప్రసిద్ధ ప్రదేశాలను సందర్శించి, అక్కడ రాత్రి బస చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఉద్యోగులు తమ సొంత జిల్లా మినహా ఇతర జిల్లాల్లోని పర్యావరణ అనుకూల (ఎకో టూరిజం) లేదా గ్రామీణ పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. అయితే, ఈ టూర్‌కు వెళ్లే సమయాన్ని విధుల్లో భాగంగానే పరిగణిస్తామని స్పష్టం చేసింది.

# శివరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

మొదటి పేజీ తరువాయి

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

# దేశంలోకి చొరబాట్లు..

మొదటి పేజీ తరువాయి

జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారిందని పేర్కొన్నారు. కమిటీకి రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని.. మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై సమగ్ర మూల్యాంకనం నిర్వహించడం.. మత, సామాజిక వర్గాల స్థాయుల్లో జనాభా మార్పుల సరళిని విశ్లేషించడం ఈ కమిటీ పని అని పేర్కొన్నారు. దేశంలో మారుతున్న జనాభా తీరుపై కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాట్లను అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# రూ.వెయ్యి కోట్ల స్కామ్..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లో 170 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని ఆర్డీవో పేర్కొన్న నాలుగు రోజుల వ్యవధిలో అక్కడి తహసీల్దార్ పట్టా భూమిగా ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రూ.వెయ్యి కోట్ల స్కామ్ జరిగితే.. తహసీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, నేతలు ఎల్.రమణ, ముఠా గోపాల్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు.

అంత ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది?

"పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దానికి భిన్నంగా పట్టా భూమిగా పేర్కొంటూ రాత్రికి రాత్రే భూభారతిలో ప్రైవేటు భూమిగా చేర్చారు. ఆర్డీవో ఆదేశాలను ధిక్కరించి ఆర్డర్ ఇచ్చే ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది? ప్రైవేటు వ్యక్తులకు భూములను ధారాదత్తం చేస్తే ఆయన్ను కాపాడుతోంది ఎవరు? తహసీల్దార్‌పై గతంలో ఏసీబీ దాడులు జరిగినా చర్యలు తీసుకోలేదు. దీని వెనుక ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన వ్యక్తి ఉన్నారు.

భూభారతిలో ఎంట్రీ జరగాలంటే కలెక్టర్, సీసీఎల్ఏ అనుమతి ఉండాలి. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు ఎవరున్నారు? ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా శంషాబాద్‌లో రూ.కోట్ల విలువైన 170 ఎకరాల భూమిని కట్టబెట్టే చేసే ధైర్యం తహసీల్దార్‌కు ఉంటుందా? ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరిపించాలి. తహసీల్దార్‌ను డిస్మిస్ చేయాలి. ఆ భూములను వెంటనే భూభారతిలో నిషేధిత జాబితాలో చేర్చాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# నరహరి లొంగుబాటు..

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ: డీజీపీ సీవీ ఆనంద్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి.. తన భార్య దానమ్మతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈమేరకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. పసునూరి నరహరిని మీడియా ఎదుట ప్రవేశపెట్టిన సందర్భంగా డీజీపీ మాట్లాడారు. నరహరి లొంగుబాటుతో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలిందన్నారు.

"పసునూరి నరహరి స్వస్థలం హనుమకొండ జిల్లా సోమిడి. డిగ్రీ చదువుతున్న సమయంలో మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లిపోయారు. 1982లో అజ్ఞాత దళ సభ్యుడిగా చేరారు. 2017లో కేంద్ర కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొందారు. తుపాకులు, మోర్టార్లు, రాకెట్లు, గ్రనేడ్ల తయారీలో ఆయన నిపుణుడు. సాంకేతిక, సంస్థాగత బాధ్యతలను ఏకకాలంలో నిర్వర్తిస్తూనే.. ఆయుధాల ఉత్పత్తి, మరమ్మతు, నిర్వహణకు సంబంధించి మావోయిస్టు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేవారు.

మావోయిస్టు కార్యకలాపాలను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. తెలంగాణకు చెందిన ముగ్గురు నేతలు.. గణపతి, జాడే సుజాత, వార్త శేఖర్ మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం సాయమందిస్తోంది" అని డీజీపీ తెలిపారు.

# ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాల న్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానియా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయాలి

**- త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తయ్యేలా చూడాలి**
**- వాహనాలు పెంచాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ధాన్యం కొనుగోళ్ళపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల, మే-26 ప్రజా దివాస్
హమాలీల సంఖ్యను పెంచి, ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సరిపడా సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, సేకరించిన ధాన్యం మిల్లులు, గోదాంలకు తరలించి అన్ లోడింగ్ వేగవంతం చేసి నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ, మిల్లులో అన్ లోడింగ్ పై కలెక్టర్ ఆరా తీశారు. మిల్లుల వారీగా ఎంతవరకు ధాన్యం అన్ లోడింగ్ చేశారో వివరాలు అడిగి, హమాలీల సంఖ్య పెంచుకునేలా యజమానులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. లక్ష్యానికి మేరకు రోజూ వారీగా కొనుగోళ్ళ శాతం క్రమంగా పెరిగేలా చూడాలని ఆదేశించారు. వర్షాలు పడే అవకాశం ఉన్న దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న బస్తాలను వెంటనే మిల్లులు, గోదాములకు తరలించేలా తక్షణ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టార్పాలిన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గన్నీ బ్యాగులు, కొనుగోలు కేంద్రాల్లో చేస్తున్న ట్యాబ్ ఎంట్రీ, తదితర వివరాలు ఆరా తీశారు. కొనుగోళ్ళు పూర్తయిన కేంద్రాల నుండి హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు. రోజూ వారీగా కొనుగోళ్ళ శాతం పెంచి, సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. తూకం వేసి ఉన్న ధాన్యం బస్తాలను తరలించేందుకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు.

# తాడుతో ఆటోలు లాగుతూ నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి



ముస్తాబాద్ /మే 26 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆటోను తాడుతో లాగుతూ నిరసన తెలిపారు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ పెరుగుతున్న ఇంధన ధరల భారం సామాన్యులపై పడుతోందని ప్రజలపై అదనపు భారం మోపే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు మాజీ ఎంపీటీసీ గుండెల శ్రీనివాస్ వివిధ హోదాలో ఉన్న పలువురు కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- వేములవాడ పట్టణంలో రైతు విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం**
**- సిరిసిల్ల,వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆత్మ కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న విప్**





వేములవాడ/ప్రజాదివాస్ మే 26
రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు..వేములవాడలోని రాజశ్రీ గార్డెన్స్‌లో వేములవాడ సిరిసిల్ల డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. అనంతరం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సిద్ధోగంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..తదుపరి ఇటీవల వేములవాడ పట్టణానికి చెందిన ఆకుల నరేష్ ప్రమాదవశాత్తు కేదార్నాథ్ లో మరణించిగ విప్ వారి భౌతికయానికి నివాళు లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..రైతులకు నూతన పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయం, నాణ్యమైన విత్తనం, పంటలలో సలహాలు సూచనలు ఇస్తూ శాస్త్రవేత్తలు నిరంతరం రైతు క్షేమం కోసం పాటుపడాలని కోరారు. వేములవాడ ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడే రైతు విజ్ఞాన కేంద్రాన్ని మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్షలు, సాంకేతిక సలహాలు ఒకే చోట అందేలా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.రైతు విజ్ఞాన కేంద్రం కోసం 40 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. జిల్లాకు ఒకటే కేంద్రం మంజూరు కాగా అది వేములవాడకు రావడం అదృష్టకరమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధిలో వెనుకబడిన వేములవాడకు ఇప్పుడు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు.గత రెండేళ్లలో వేములవాడ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని అన్నారు. ధార్మిక, కార్మిక, వ్యవసాయ రంగాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. నేతన్నల కోసం యార్న్ డిపోను తీసుకువచ్చామని, మహిళా సంఘాల బలోపేతం కోసం 8 వేల వీఓ బిల్డింగ్‌లను వర్చువల్ విధానంలో సీఎం ప్రారంభించారని వెల్లడించారు.
పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నియోజకవర్గ పరిధిలో 13 ప్రాంతాల్లో 33/11 సబ్‌స్టేషన్లకు మంజూరు తీసుకువచ్చామని పేర్కొన్నారు.నాకు రాజకీయాల కంటే అభివృద్ధే ముఖ్యం అని వారు స్పష్టం చేశారు... రైతుల సంక్షేమంపై నిజమైన హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందన్నారు. గతంతో పోలిస్తే ఈసారి వరి దిగుబడులు పెరిగాయని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు.తడిసిన ధాన్యం ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రైతులు వరి కొయ్యాలను కాల్చకుండా పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.

# భూసార, తేమ సంరక్షణ పనులలో నాణ్యత పురోగతిపై సమీక్ష నిర్వహించిన డిఎఫ్.... సత్యనారాయణ



వీర్నపల్లి మే 26 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల ౘ కరీంనగర్ జిల్లా అటవీ అధికారి శ్రీ ఎస్. సత్యనారాయణ (డి ఎఫ్ ఓ) వీర్నపల్లి సెక్షన్ పరిధిలోని అటవీ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అటవీ రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాల అమలును పరిశీలించారు.ఈ సందర్భంగా అటవీ ప్రాంతాల్లో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న (ఎస్ ఎం సి) భూసార, తేమ సంరక్షణ పనులను తనిఖీ చేసి, పనుల నాణ్యత, పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు.అటవీ ప్రాంతాలలో అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అటవీ సిబ్బందికి ఆదేశించారు. అలాగే భూసార మరియు తేమ సంరక్షణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు , డిప్యూటీ రేంజ్ అధికారి మోహన్‌లాల్ , సెక్షన్ అధికారులు సకారాం, శ్రీ శ్రావణ్ కుమార్ , బీట్ అధికారులు కిరణ్, రజిత , సతీష్ , తిరుపతి నాయక్ , శ్రీకాంత్ , అనూష బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి ఎంపీడీవో ఆఫీస్ ముందు పురుగుల మందు డబ్బాతో ట్రాక్టర్ యజమాని ఆందోళన!

**- ఏడాది దాటినా రాని ఉపాధి డబ్బులు.. టీఏ బెదిరిస్తున్నాడంటూ బాధితుడి ఆవేదన!**



చందుర్తి మండలం ప్రజాదివాస్ మే 26
తమకు చెల్లించాల్సిన బిల్లుల జాప్యాన్ని నిరసిస్తూ ఓ ట్రాక్టర్ యజమాని పురుగుల మందు డబ్బాతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన ఘటన మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుడు, స్థానికుల కథనం ప్రకారం... చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన లాండే సంతోష్ అనే ట్రాక్టర్ యజమాని 2025లో ఉపాధి హామీ పథకం కింద రోడ్ల మరమ్మతుల కోసం సుమారు 200 ట్రిప్పుల మట్టిని తరలించారు. ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ) నాగరాజు బిల్లు ఇప్పిస్తానని నమ్మబలకడంతోనే తాను ఈ పనులు చేశానని బాధితుడు తెలిపాడు. బిల్లుల చెల్లింపుల్లో కొంత జాప్యం ఉంటుందని సంతోష్‌కు ముందే వివరించిన టీఏ నాగరాజు, తన సొంత పూచికత్తుతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నారని సమాచారం. అయితే, పనులు పూర్తయి సుమారు ఏడాది గడుస్తున్నా బిల్లు డబ్బులు రాకపోవడంతో సంతోష్ తన డబ్బుల గురించి టీఏ నాగరాజును నిలదీశాడు. దీంతో నాగరాజు బాధ్యతారాహిత్యంగా సమాధానం చెబుతూ తననే బెదిరిస్తున్నాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు సైతం సమాధానం దాటవేస్తూ, ఇప్పుడు కొత్తగా పనికి సంబంధించిన ఆధారాలు తీసుకురావాలంటూ వేధిస్తున్నారని సంతోష్ ఆరోపించారు. పని మొదలుపెట్టేటప్పుడు ఒకలా, పూర్తయ్యాక మరోలా వ్యవహరిస్తూ బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు.న్యాయం జరగకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాధితుడు సంతోష్, పురుగుల మందు డబ్బాతో వచ్చి చందుర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసనకు దిగాడు. ఈ విషయమై ఏపీవో రాజయ్యను వివరణ కోరగా... సదరు పనులకు సంబంధించిన పేమెంట్ రికార్డులను ఇప్పటికే నమోదు చేశామని, ప్రభుత్వం నుండి నిధులు రాగానే బాధితుడికి బిల్లు డబ్బులు చెల్లిస్తామని స్పష్టం చేశారు.

# లిఫ్ట్ లో ఇరుక్కున్న సిరిసిల్ల డీఆర్డీఏ ఎపిడి అధికారి..

**- ఊపిరి ఆడటం లేదని తోటిద్యోగులకు ఫోన్...**

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ మే 26
సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలోని లిఫ్టులో డీఆర్డీఏ ఎపిడి అధికారి కూర నర్సింహులు ఇరుక్కున్నారు. విధులకు హాజరయ్యేందుకు మంగళవారం కలెక్టరేట్ కు



చేరుకున్న ఆయన పై అంతస్తుకు వెళ్లడానికి లిఫ్ట్ ఎక్కారు. సాంకేతిక కారణాలతో లిఫ్ట్ మధ్యలోనే ఆగిపోయింది. శ్వాస ఆడడం లేదు అంటూ తోటి ఉద్యోగులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సుమారు గంటన్నర తర్వాత సాంకేతిక నిపుణులు లిఫ్ట్ నుంచి ఆయనను బయటకు తీసుకొచ్చారు. దీంతో ఏం జరుగుతుందోనని ఉత్కంటగా ఎదురుచూసిన కలెక్టరేట్ ఉద్యోగులు.. చివరకు అధికారి క్షేమంగా తిరిగి రావడంతో అంత ఊపిరిపీల్చుకున్నారు..

TGTEL/25/A0827
ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
బుధవారం 27-05-2026

# డ్రైవర్ అశోక్‌ను తొలగించలేదు.. వస్తున్న వార్తలన్నీ అవాస్తవం: మంత్రి పొన్నం ప్రభాకర్

**- అతను ఆర్టీసీ ఉద్యోగి కాదు.. అయినా తొలగించవద్దని ఓనర్‌కు చెప్పాం: మంత్రి పొన్నం క్లారిటీ**
**- రైతుల పక్షాన మాట్లాడితే తప్పేంటి జగిత్యాల డ్రైవర్ వ్యవహారంపై రాజకీయం వద్దు: మంత్రి పొన్నం**

జగిత్యాల జిల్లా/ప్రజాదివాస్ మే 26



జగిత్యాల జిల్లాలో రైతుల సమస్యలపై అధికారులను ప్రశ్నించిన అశోక్ అనే ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను ఉద్యోగం నుంచి తొలగించారంటూ వస్తున్న వార్తలపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఆ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అవన్నీ పూర్తిగా అవాస్తవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయమై మంత్రి మాట్లాడుతూ.. సదరు డ్రైవర్ అశోక్ ఆర్టీసీ శాశ్వత ఉద్యోగి కాదని, ఆయన కేవలం ఆర్టీసీలో నడిచే హైర్ (అద్దె) బస్సు డ్రైవర్ మాత్రమేనని వివరించారు. అయినప్పటికీ, రైతుల సమస్యలపై ఆయన మాట్లాడిన విధానాన్ని తాము స్వాగతిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కేవలం ప్రశ్నించినందుకే అతడిని విధుల్లోంచి తీసేయవద్దని సదరు ప్రైవేటు బస్సు యాజమాన్యానికి తాము స్పష్టమైన సూచనలు చేశామని వెల్లడించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఇలాంటి సున్నితమైన అంశాలను పట్టుకుని ప్రతిపక్ష పార్టీలు అనవసర రాజకీయం చేయవద్దని ఆయన హితవు పలికారు.

# కోనరావుపేటలో వీఓఏల నిరవధిక సమ్మె: సీఐటీయూ జిల్లా నాయకుడు ఎల్లారెడ్డి సంఘీభావం

**- ”గౌరవ వేతనం వద్దు - కనీస వేతనం కావాలి”, “ఉద్యోగ భద్రత మా హక్కు” అంటూ నినాదాలు**
**- రూ. 20,000 కనీస వేతనం ఇచ్చే వరకు పోరాటం ఆపొద్దు: సీఐటీయూ జిల్లా నాయకుడు ఎల్లారెడ్డి**

కోనరావుపేట మండలం/ప్రజాదివాస్ మే 26



తెలంగాణ ఐకేపీ, వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సెర్ప్ ఆధ్వర్యంలో కోనరావుపేట మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం ఉధృతంగా కొనసాగింది. ఈ నిరసన కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకుడు ఎల్లారెడ్డి విచ్చేసి వీఓఏల సమ్మెకు తమ పూర్తి మద్దతును, సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి రాత్రింబవళ్ళు శ్రమిస్తున్న వీఓఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 20,000 ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్‌ఆర్ పాలసీని వర్తింపజేయాలనే వారి డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని పేర్కొన్నారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడంతో పాటు 58 జీఓను సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించేంత వరకు, వారి డిమాండ్లు నెరవేరేంత వరకు సీఐటీయూ అండగా ఉంటుందని, పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, పెద్ద సంఖ్యలో వీఓఏలు పాల్గొని “గౌరవ వేతనం వద్దు - కనీస వేతనం కావాలి”, “ఉద్యోగ భద్రత మా హక్కు” అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఈ నిరవధిక సమ్మెను ఇలాగే కొనసాగిస్తామని జేఏసీ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేటు వేయడం సరికాదు: జీవన్ రెడ్డి

జగిత్యాల జిల్లా/ప్రజాదివాస్ మే 26

డ్రైవర్ అశోక్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే రెండేళ్లు అతని కుటుంబ పోషణ బాధ్యత బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుంది మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి



# తక్కువ ఖర్చు.. నాణ్యమైన భోజనం..

**- వేములవాడలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్**
**- ‘మెప్మా’ క్యాంటీన్ లో స్వయంగా భోజనం చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

వేములవాడ/ప్రజాదివాస్ మే 26

మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి: ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ సందర్శనలో మున్సిపల్ చైర్మన్ కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్న రాజుమహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు ఏర్పాటు చేసిన మెప్మా క్యాంటీన్ ఉ క్యాటరింగ్ కేంద్రాన్ని రాజరాజేశ్వరి దేవి మహిళా స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలాంటి క్యాంటీన్ల ఏర్పాటుకు పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. క్యాంటీన్ ప్రారంభోత్సవం అనంతరం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్యాంటిన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంటీన్‌లో స్వయంగా భోజనాన్ని స్వీకరించి, రుచిని మరియు నాణ్యతను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వేములవాడ ప్రభుత్వాసుపత్రికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే పేద రోగులతో పాటు, వారి సహాయకులకు, అలాగే దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఈ క్యాంటీన్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు. చాలా తక్కువ ఖర్చుతోనే అందరికీ నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం ఇక్కడ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. దీనివల్ల ఒకవైపు ప్రజలకు తక్కువ ధరకే భోజన వసతి దొరకడమే కాకుండా, మరోవైపు స్థానిక మహిళా స్వయం



సహాయక సంఘాల సభ్యులకు చక్కటి ఉపాధి లభించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ క్యాంటీన్‌ను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు స్థానిక వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం.

**- అక్రమ ఫైనాన్స్,వడ్డీ దందాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఏకకాలంలో ఆకస్మిక దాడులు.**
**- అధిక వడ్డీలతో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు..**
**- అనుమతులు లేకుండా ఫైనాన్స్,వడ్డీ వ్యాపారం చేస్తే కేసులు నమోదు.**
**- 06 కేసులు నమోదు, రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు,1,77,000 ,విలువ గల బంగారు,వెండి ఆభరణాలు స్వాధీనం.**
**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

రాజన్న సిరిసిల్ల జిల్లా మే 26 ప్రజా దివాస్

జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు 15 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న



వారిపై 06 కేసులు నమోదు చేసి రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు,1,77,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించడం, అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్ధతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం..

సిరిసిల్ల జిల్లా మే 26 ప్రజా దివాస్

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్..పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు..ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం కాంగ్రెస్ ని బలోపేతం చెయ్యాడం..ఏ ఐ సి సి ఇచ్చిన పిలుపు ప్రకారం మన పార్టి ని బలోపేతం చేయుట గారమా కమిటీలు వార్డ్ కమిటీ లు వేయుట జరిగింది..దేశం లో బిజెపి పార్టి వైపాళ్యలను ప్రజలకు తెలియచేసి విదంగా ముందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుంది.నిరుపేద కూలీలకు ఉపాది పని కల్పించింది ఇందిరా గాంధీ ఉపాది పథకం కాంగ్రెస్ పార్టి తీసుకు వచ్చిందే.. కునా శ్రీశైలం గారి ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం ముందుకు వెళ్లేందుకు అందరం కృషి చేద్దాం మన పార్టి బలోపేతం అవ్వటం వలన మన అందరికి ఉపయోగం అవుతుంది. రాబోవు రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టి అధికారం లోకి వస్తుంది ..కాంగ్రెస్ పార్టి ప్రభూత్వం మీద వచ్చి అపవాదులను తిప్పికొట్టాలి బి ఆర్ ఎస్ వాళ్ళు మన ప్రభుత్వం మీద అనేక అబద్దాలు చెప్పుతున్నారు అట్టి వాటిని మనం తిప్పి కొట్టాలి మన ప్రభుత్వం వచ్చాక కోటి చీరల ఆర్డర్ ఇచ్చి మహిళలకు ఇచ్చాము మళ్ళీ ఇప్పుడు చీరలకు ఆర్డర్ ఇవ్వటం జరిగింది కేటీఆర్ మన ప్రభుత్వం మీద అబద్దాలు చెప్తూ వున్నాడు . మనం అమలు చేసిన 200 యూనిట్ల కనరంటు మనల్ని చూసి తమిళనాదు మొదటి సంతకం చేసినారు ..తెలంగాణ కేంద్రానికి కుల గనన జరిపి రోల్ మోడల్ గా ఏర్పడ్డది. సన్న బియ్యం ఒక్క మన రాష్ట్రము లోనే ఇస్తుంది ఎక్కడ ఇవ్వటం లేదు.. ఇందిరమ్మ ఆత్మీయ జీవిత బీమా పథకం




5లక్షల బీమా జూన్ 2 న తీసుకు వస్తున్నాము ఇది దేశం లోనే రోల్ మోడల్ గా ఏర్పడ్డది. గత ప్రభుత్వం లో వున్నా స్కీమ్ లను ఒక్కటి కూడా తీసివేయకుండా ముందుకు వెళ్తు కొత్త పథకాలను ప్రవేశ పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రభుహ్వం పక్షాన ప్రజలు మన వైపు వున్నారు అందుకే అన్ని ఎన్నికల్లో మనమే గెలిచాము అని అన్నారు...

# గ్రామ దీపికల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

ప్రజా దివాన్

గ్రామ దీపికల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి మాజీ ఎం ఎల్ ఏ , నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చ నాగేశ్వరరావు ఉ మాజీ జడ్పీటీసి సున్నంనాగమణి మండుటెండలో గ్రామ దీపికలు సమ్మె చేస్తుంటే...కాంగ్రెస్ నాయకులు ఏసీలో సేదతీరుతున్నారు వీఓఏలకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.20 వేల వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి గ్రామ దీపికల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ అశ్వారావుపేట రింగు రోడ్డు వద్ద తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న గ్రామ దీపికల దీక్షా శిబిరాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎం ఎల్ ఏ , బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ,మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు.గ్రామ దీపికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఆవేదనను ఆయన అడిగి తెలుసుకుని అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా గ్రామ దీపికలు న్యాయం కోసం దీక్షలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం ఏసీ గదుల్లో సేదతీరుతున్నారని మండిపడ్డారు. పాలకులకు మహిళల కష్టం, ఆవేదన కనబడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలు కన్నీరు పెట్టుకున్న రాజ్యం ఎప్పుడూ బాగుపడిన దాఖలాలు లేవని. గ్రామ దీపికలపై ప్రభుత్వం చిన్నచూపు మానుకోవాలి అని హెచ్చరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వీఓఏలకు న్యాయం జరిగిందని, అప్పట్లో రూ.3 వేలుగా ఉన్న గౌరవ వేతనాన్ని మాజీ సీఎం కేసీఆర్ రూ.5 వేలుకు పెంచారని గుర్తు చేశారు. ప్రస్తుతం గ్రామ దీపికలపై పనిభారం పెరిగినా,తగిన గుర్తింపు లేదా వేతనం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఎన్నికల సమయంలో వీఓఏలకు నెలకు రూ.20 వేల వేతనం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని.గ్రామ దీపికల సమస్యలను పార్టీ అధినేత కేసీఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి, పార్టీ తరపున రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని భరోసా ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా



ఉన్న గ్రామ దీపికలందరికీ వెంటనే రూ.20 వేల వేతనం అమలు చేయాలని మరియు వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం కాసాని నాగ శేష పద్మ(చంద్ర మోహన్) వి వో ఏ లకోసం తెచ్చిన కొబ్బరి నీళ్ళు మరియు భోజనం వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి జూపల్లి రమణరావు,ప్రకాశ్ రావు,కాసాని నాగ శేష పద్మ(చంద్ర మోహన్), కౌన్సిలర్ భూక్యా ఉదయ జ్యోతి(ప్రసాద్),జజ్జూరపు శ్రీరామ్ మూర్తి, సత్యవరపు సంపూర్ణ,నారం రాజ్ శేఖర్,జ్యోత్స్న,గోవింద్,జీవన్ రావు,తగరం జగన్నాథం,వేలేటి పార్వతి, అమీర్,రఫీ,చిప్పనపల్లి శ్రీను,చందా కుమార స్వామి,జక్కుల రాంబాబు,గంగాధర్, ఇస్లావత్ లక్ష్మి,శివ, తదితరులు ఉన్నారు.
3

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం..

**- జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి : విద్యార్థులకు సూచన**

ప్రజా దివాన్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో 550కు పైగా మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త, ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ దుద్దెల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి మార్కుకూ ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, కేవలం బట్టిపద్ధతిలో చదవకుండా ప్రతి అంశాన్ని లోతుగా అర్థం చేసుకుంటూ చదివితేనే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. మార్కులతో పాటు ఆధ్యాత్మిక భావన, సామాజిక సేవ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, అప్పుడు మాత్రమే జీవితం సంపూర్ణంగా, సంతోషదాయకంగా మారుతుందని పేర్కొన్నారు. పిల్లల్లో మంచి విలువలు పెంపొందించే బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందని అన్నారు.

ఐవిఎఫ్ ఆధ్వర్యంలో తొలిసారిగా జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 56 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలువేరి మారుతి, యువజన విభాగం రాష్ట్ర




నాయకులు నరేశ్, నవీన్, జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు బుక్క రజని, కోశాధికారి గజవాడ రవి అన్నపూర్ణ, ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షుడు ఎల్లంకి సుదర్శన్, ఎర్రం విజయ్ కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు ఎర్రం ఈశ్వర్, సలహాదారులు శనిశెట్టి శ్రీనివాస్, మందుల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు: యెల్ల పోశెట్టి

**- బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఉద్యమకారుల సదస్సు.. విజయవంతం చేయాలని పిలుపు**

**- ఉద్యమకారుల గుర్తింపునకు 'కేకే కమిటీ' వేయడంపై హర్షం.. ప్రభుత్వానికి కళాకారుల కృతజ్ఞతలు**




వేములవాడ / ప్రజాదివాస్ మే 26

ఈనెల 31వ తేదీ మధ్యాహ్నం 2:00 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (ఒఖఫీ) కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్, కళాతపస్వి యెల్ల పోశెట్టి తెలిపారు. మంగళవారం ఉదయం వేములవాడలోని తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రాష్ట్ర సదస్సు ఒఖఫీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరగనుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం 'కేకే కమిటీ'ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, కేకే కమిటీ చైర్మన్ మీాజ ప్రొఫెసర్ కోదండరామ్, మీాజ అద్దంకి దయాకర్, మాజీ మీాజ రాములు నాయక్‌లకు కళాకారుల రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు, కళాభివందనాలు తెలియజేశారు. ఈనెల 31న జరిగే రాష్ట్ర సదస్సుకు వివిధ జిల్లాల, మండలాల అధ్యక్షులు, కన్వీనర్లు, కో-కన్వీనర్లు, కోఆర్డినేటర్లతో పాటు ఉద్యమకారులు, కళాకారులు, సాహితీవేత్తలు, కవులు, రచయితలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని యెల్ల పోశెట్టి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య, న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్, ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, దక్షిణ తెలంగాణ కోఆర్డినేటర్ వెన్నమల్ల వెంకటేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షుడు వారాల దేవయ్య, ఉపాధ్యక్షుడు కనపర్తి హన్మండ్లు, ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, కోశాధికారి బుర్రి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల మెరుపు దాడులు

**- వడ్డీ మాఫియా గుండెల్లో రైళ్లు: పలు మండలాల్లో ఏకకాలంలో సోదాలు, భారీగా పత్రాలు స్వాధీనం**

**- అధిక వడ్డీలతో పీడిస్తే కఠిన చర్యలు: వ్యాపారులకు ఎస్పీ హెచ్చరిక, బాధితులు ఫిర్యాదు చేయాలని సూచన**

రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ మే 26



రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ వడ్డీ వ్యాపారాలపై పోలీసులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో ఏకకాలంలో నిర్వహించిన మెరుపు దాడులు వడ్డీ వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి. వేములవాడ, సిరిసిల్ల, కోనరావుపేట, గంభీరావుపేట, రుద్రంగి సహా పలు మండలాల్లోని ప్రముఖ వడ్డీ వ్యాపారుల ఇళ్లను టార్గెట్ చేస్తూ పోలీసులు ఈ సోదాలు నిర్వహించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని, చట్ట విరుద్ధంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ సోదాల్లో భాగంగా వడ్డీ వ్యాపారుల ఇళ్ల నుంచి పెద్ద ఎత్తున అక్రమ పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాధితుల నుంచి బలవంతంగా రాయించుకున్న కీలక డాక్యుమెంట్లు, ప్రామిసరీ నోట్లు, సంతకాలు చేసిన ఖాళీ చెక్కులను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అక్రమంగా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తూ, ప్రజలను మానసికంగా, ఆర్థికంగా పీడిస్తున్న వారిపై కఠిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తీవ్రంగా హెచ్చరించారు. అధిక వడ్డీల బారిన పడి, వేధింపులు తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న బాధితులు ఎవరైనా ఉంటే ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు, పట్టుబడిన సొత్తు, పత్రాల విలువపై అధికారిక సమాచారం ఇంకా అందాల్సి ఉంది.

# మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



రాజన్న సిరిసిల్ల, మే -26 ప్రజా దివాస్

మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు.జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి వారికి వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా బాధితులకు చికిత్స, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నాగరాజ్ గౌడ్ నియామకం..

ప్రజా దివాస్




కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతరావు నేతృత్వంలో, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అధ్యక్షతన నాగరాజ్ గౌడ్‌కు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియామక పత్రం అందజేయబడింది. ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన యువ నాయకుడు ఇలియాస్ బాయ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కాంగ్రెస్ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తానని నాగరాజ్ గౌడ్ పేర్కొన్నారు.

# ఆసుపత్రిలో ఉన్న లాలును పరామర్శించిన తాటి

ప్రజా దివాస్



25 వేల ఆర్థిక సాయం అందజేత, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచన

ఖమ్మం:దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామానికి చెందిన సోయం లాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఖమ్మం పట్టణంలోని యలమద్ది ప్రైవేట్ హాస్పిటల్‌లో కోమాలో చికిత్స పొందుతుండగా, బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు శనివారం పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. యలమద్ది హాస్పిటల్‌లోని ఐసియులో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న సోయం లాలు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపారు. వైద్య ఖర్చుల నిమిత్తం సాయంగా 25 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి చికిత్స వివరాలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. లాలు త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో చాప చల్మారావు తదితరులు పాల్గొన్నారు...

## తిప్పారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అండదండలతో జోరుగా సాగుతున్న ఇసుక దందా

**అధికారులు స్పందించి ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయాలి... గ్రామస్తుల డిమాండ్**




ప్రజా దివాస్

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం తిప్పారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ అండదండలతో ఇసుక మాఫియా జోరుగా కొనసాగుతుంది. వివరాల్లోకి వెళితే తిప్పారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నూకం శీను అన్నదండలతో చింతకుంట్ల పరమేష్, పూపాల శ్రీశైలం, పురం ఆంజనేయులు అనే వ్యక్తులు రాత్రి సమయంలో గ్రామం సమీపంలో ఉన్న వాగు నుండి జెసిబి సహాయంతో ఆఫ్ లైన్ లో ఇసుక దందా కొనసాగిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. సర్పంచ్ మాత్రమే కాకుండా అధికారుల సహకారం కూడా అక్రమ ఇసుక రవాణాకు ఉందని మరికొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై పై అధికారులు విచారణ చేపట్టి ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# రాత్రి సమయంలో కూడా మొక్కజొన్న అన్‌లోడింగ్ కొనసాగేలా చర్యలు చేపట్టాలి

**- ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ అంకిత్**

ప్రజా దివాస్



లక్ష్మీదేవిపల్లి : మండలంలోని బంగారు చిలక మొక్కజొన్న నిల్వ గోడౌన్‌తో పాటు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. బంగారు చిలక మొక్కజొన్న గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, గోడౌన్‌కు చేరుతున్న మొక్కజొన్న లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్‌లో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, కొత్తగూడెం, టేకులపల్లి, ఇల్లందు, చర్ల, సమ్మెట, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల తదితర మండలాల నుంచి మొక్కజొన్న ఇక్కడికి వస్తోందని తెలిపారు. అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యం కాకుండా రాత్రివేళల్లో కూడా పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం తగిన లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు హమాలీలను నియమించాలని సూచించారు. గోడౌన్‌లో మొక్కజొన్న నిల్వల అన్‌లోడింగ్ తీరును, బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పూర్తి నిల్వ సామర్థ్యాన్ని వినియోగించుకునేలా పంటను నిల్వ చేయాలని, ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిల్వ సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా మొక్కజొన్న బస్తాలను సాధ్యమైనంత ఎక్కువ ఎత్తులో పేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీలతో మాట్లాడిన కలెక్టర్, ఒక్క లారీ అన్‌లోడింగ్‌కు ఎంత సమయం పడుతోంది, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, పూర్తి స్థితిపై సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం మే నెలలో ప్రారంభమైన పనులు ఇప్పటివరకు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పనుల ఆలస్యానికి గల కారణాలను వివరంగా నివేదించాలని ఆదేశించారు. పనుల అమలులో జాప్యం చోటుచేసుకున్న కాంట్రాక్టర్లకు మెమోలు జారీ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 కోట్ల వ్యయంతో మహిళా సాధికారతకు వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాల పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు ఎప్పటిలోగా పూర్తి అవుతాయో అధికారులను ఆరాతీశారు. పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సంఖ్యలో కార్మికులను నియమించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవనంలోని ప్రతి బ్లాక్‌ను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయాలని, స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ఈ పరిశీలనలో తాసిల్దార్ శిరీష, పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాలు దాటిన బాలికలు తప్పనిసరిగా హెచ్పీ వ్యాక్సిన్ తీసుకోవాలి

ప్రజా దివాస్

14 సంవత్సరాలు దాటిన బాలికలు తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వలన భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నుంచి విముక్తి పొందవచ్చునని అలాగే తల్లిదండ్రులు ఆడపిల్లలకు యుక్త వయసు వచ్చినప్పుడే వివాహాలు చేయాలని భద్రాచలం సర్పంచ్ పూణెం కృష్ణ అన్నారు. మంగళవారం దుమ్మగూడెం ప్రాజెక్ట్ పరిధిలోని భద్రాచలం సెక్టార్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల సందర్భంగా భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిడిపిఓ జ్యోతితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పనిచేయుచున్న అంగన్వాడి కార్యకర్తలు మరియు ఆయాలు చిన్నారులకు రక్తహీనత కలగకుండా న్యూట్రిషన్ ఫుడ్ సక్రమంగా అందించాలని, గర్భిణీ స్త్రీలకు సమయానుకూలంగా బాలామృతం అందజేసి పుట్టబోయే బిడ్డ మంచి ఆరోగ్యంగా ఉండేలా గర్భిణీలు పలు జాగ్రత్తలు తీసుకునేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే పోషకాహార ప్రాముఖ్యత గురించి తప్పనిసరిగా గ్రామాలలో తెలియజేయాలని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకునేలా చూడాలని అన్నారు. అనంతరం సిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఎక్కువ శాతం బాల్య వివాహాలు చేస్తూ ఉంటారని వాటిని నిరోధించడానికి మా ప్రాజెక్టు తరుపున ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, యువతికి 18 సంవత్సరాలు, యువకుడికి 21 సంవత్సరాలు నిండితేనే వివాహాలు జరిపించాలని, మైనార్టీ తీరకముందు వివాహాలు జరిపిస్తే వివాహాలు జరిపిన వారికి పెళ్లి చేసిన పురోహితులకు మరియు ఆ గ్రామ పెద్దలకు తల్లిదండ్రులకు ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని, గ్రామంలోని యువజన కార్యకర్తలు గ్రామములో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే తప్పనిసరిగా ఐసిడిఎస్ కార్యాలయమునకు సంప్రదించి తెలియజేయాలని అలా రాని పక్షంలో 1098 నెంబర్కు ఫోన్ ద్వారా తెలియజేస్తే తప్పనిసరిగా




వారిపై చర్యలు తీసుకుంటారని అన్నారు. అలాగే గ్రామంలోని యూత్ సంబంధించిన యువకులు మానవ అక్రమ రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు నీగా పెడుతూ ఉండాలని అన్నారు అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన బాలికలు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, అనసూయ మరియు బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

ప్రజా దివాస్



మహిళలల ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది మహిళలను గౌరవించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాపుల కానపర్తి గ్రామంలో మహిళా సమైక్య భవనంనకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం సంగెం మండలం కాపులకానిపర్తి గ్రామంలో మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా కాపుల కానపర్తి, ఆశాలపల్లి, కాట్రపల్లి, వెంకటాపురం గ్రామాలలో నిర్మించనున్న మహిళా సమైక్య భవనం నకు జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి,2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నిన్న హైదరాబాద్ సచివాలయం నుండి ఎనిమిదివేల స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామంలో సమావేశాలకు మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్కు అనుగుణంగా ఆధునిక వసతులతో ఇందిరా గాంధీ స్త్రీ శక్తి భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ తరహాలో మహిళా శక్తి సూపర్ బజార్లు ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. మహిళా సంఘాలకు రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కొరకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల వంటి విప్లవాత్మక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల కోసం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పరకాల ఇందిరా మహిళ డైరీని ఏర్పాటు చేస్తున్నాము అన్నారు.

ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక TGTEL/25/A0827

బుధవారం 27-05-2026

# అంబేద్కర్ భవన్‌లో బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశంలో పాల్గొన్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**– డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

ప్రజా దివాస్

హనుమకొండ నగరంలోని అంబేద్కర్ భవన్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్స్ ముఖాముఖి అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ మరియు బూత్ స్థాయి ప్రక్రియలపై ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ప్రతి ఏజెంట్ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఏజెంట్ వెంటనే తమ గ్రామ పంచాయతీకి వెళ్లి, సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ ఎవరో తెలుసుకొని,



తాము కాంగ్రెస్ పార్టీ బి ల్ ఏ గా పరిచయం చేసుకోవాలని సూచించారు. బి ఎల్ ఓ లు 2025 ఓటర్ల జాబితాలోని ప్రతి ఓటర్‌ను, 2002 ఓటర్ల జాబితాతో లింక్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో లింక్ అయిన ఓటర్లకు వివరాలతో కూడిన 'ఎన్యూమరేషన్ ఫారం', లింక్ కాని వారికి 'ఖాళీ ఎన్యూమరేషన్ ఫారం' వస్తుందని వివరించారు. లింక్ కాని ఓటర్లు తగిన గుర్తింపు పత్రాలను జతచేసి ఫారం నింపాల్సి ఉంటుందన్నారు. బూత్ ఓటర్ల డేటా లెక్కింపునకు ముందే 2025 ఓటర్ల లిస్టును తీసుకొని ఓటర్ల వివరాలు కనుక్కోవాలని ఏజెంట్లను కోరారు. ఒకవేళ 2002లో ఓటర్ వేరే ప్రాంతంలో ఉంటే ఆ నియోజకవర్గం, గ్రామం,ఇంటి నంబర్ మరియు పాత ఓటర్ ఐడీ నంబర్‌ను సేకరించి బి ఎల్ ఓకి ఇస్తే సులభంగా మ్యాపింగ్ అవుతుందని పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభం కాకముందే బి ఎల్ ఓ ల దగ్గర నుండి లింక్ కాని ఓటర్ల లిస్టును సేకరించాలని ఆదేశించారు. 18 నుండి 43 ఏళ్ల లోపు ఉన్న ఓటర్ల తల్లిదండ్రుల ఓటర్ వివరాలను నోట్ చేసుకోవాలని, వలస వెళ్లిన ఓటర్లను గుర్తించి వారి పాత నియోజకవర్గ వివరాలను సేకరించాలని సూచించారు. మన కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల ఆధార్ కార్డ్, పాత ఓటర్ ఐడీ, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకునేలా చూడాలన్నారు. డేటా లెక్కింపు మరియు ఖాళీ ఫారాలు ఇచ్చే లోపే వీలైనంత ఎక్కువ మంది ఓటర్లను లింక్ చేయించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే లింక్ అయిన ఓటర్లు కేవలం సంతకం పెట్టి, ఫోటో అంటిస్తే సరిపోతుందని ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# గట్టుతుమ్మెన్ కు మర్రి జనార్దన్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక

**టిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు....**
**ఉరుకునేదే లేదన్న గులాబీ శ్రేణులు**

ప్రజా దివాస్





నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం గట్టుతుమ్మెన్ గ్రామానికి బుధవారం రోజు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలపై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ కేసులను నిరసిస్తూ బిఆర్ఎస్ అధిష్టానం తీసుకున్న నిర్ణయం ప్రకారం టిఆర్ఎస్ రాష్ట్రస్థాయి నేతలు గట్టుతుమ్మెన్ గ్రామానికి రానున్నారు. ఈ నేపథ్యంలో నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వీరితో పాటు పార్టీ సీనియర్ నాయకులు పోకల మనోహర్, జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు రానున్నారు. గ్రామంలోని అక్రమ కేసులకు గురైన పార్టీ కార్యకర్తలను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అధికార పార్టీ తీరును నిరసిస్తూ పెటపరమైన పోరాటాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ పర్యటనను అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బల్మూర్ మండల టిఆర్ఎస్ పార్టీ కమిటీ పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా నిలిచిన పార్టీ నాయకులు, లీడర్లు, తోటి కార్యకర్తలు

**– 53 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన గులాబీ పార్టీ శ్రేణులు**

ప్రజా దివాస్

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మానవత్వాన్ని చాటుకున్నారు. ఉప్పునుంతల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నడిగడ్డ యాదగిరి అనారోగ్యం కారణంగా హైదరాబాద్, హస్తినాపురంలోని "వెల్ నెస్ హాస్పిటల్లో" ఐసీయూలో తొమ్మిది రోజులు చికిత్స పొంది క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చిన యాదగిరి కుటుంబ పరిస్థితి చూసి వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని పార్టీ నాయకులు, లీడర్లు, కార్యకర్తలు కలిసి తమకు తోచినంత ఆర్థిక సహాయం చేసి పార్టీ కార్యకర్తకు అండగా నిలవాలని నిర్ణయించుకొని 53,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డబ్బులు ఇచ్చినవారు : సత్తు భూపాల్ రావు, కొత్త రవీందర్ రావు, కట్ట గోపాల్ రెడ్డి, మేడమోని కృష్ణయ్య, ఆలూరి పర్వతాలు, సిహెచ్ సుధాకర్, మేడమోని తిరుపతయ్య, అంతటి నిరంజన్ గౌడ్, మేడమోని శ్రీను, ఎల్లయ్య యాదవ్, చిన్న



జంగయ్య, బర్ల బాలస్వామి, గుజ్జ సతీష్ రెడ్డి, పాత్కుల కుర్మమ్య, బొల్లె మల్లేష్, తాండ్ర శేఖర్, సిహెచ్ రాజు, మేడమోని బాలకృష్ణ, బింగి పర్వతాలు, మేడమోని రాము, ఆలూరి వెంకటేష్, బాల గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి నా ధ్యేయం: కోడి వెంకన్న 8వ వార్డు సభ్యులు

ప్రజా దివాస్



గ్రామభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మహబూబా జిల్లా దంతలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామ 8వ వార్డు నెంబర్ కోడి వెంకన్న అన్నారు. కుమ్మరి కుంట్ల గ్రామంలో వరుసగా రెండవసారి ఓసారి సతీమణి కోడి ఉమ, ఇప్పుడు భర్త కోడి వెంకన్న వార్డుని అభివృద్ధి పథంలో పనిచేస్తూ ప్రజల మనిషిగా మన్ననలు పొందుతూ తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రజలకు చేరువేయడంలో ముందు ఉంటూ తానవంతు కృషితో గ్రామ ప్రజల సహకారంతో ముందుకు కొనసాగుతూ సీసీ రోడ్డును సైతం నిర్మాణానికి కృషి చేస్తూ నిరంతరం భార్యా,భర్తలు ఇద్దరు గ్రామ అభివృద్ధి పథంలో కొనసాగుతున్న వారిని చూసి గ్రామస్తుల నుంచి దీవెనలు పొందుతున్నారూ తన కుటుంబం గ్రామ అభివృద్ధికి అంకితం అని నమస్తే ఇందూర్ ఇంటర్వ్యూలో చెప్పారు. గ్రామంలో రూ.లక్షల పనుల అభివృద్ధి చేయడానికి ముందుంటాన్నారు. కక్షలు, కార్పణ్యాలకు తను దూరం అని అన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి...

**– కార్పొరేటర్ మాసం గణేష్....**

ప్రజా దివాస్

బాల్య వివాహాలను అరికట్టాలని , బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలకు తీవ్ర నష్టం జరుగుతుందని 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మంగళవారం రోజున బాల్య వివాహరహిత తెలంగాణ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ మాసం గణేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల కలిగే ఆడపిల్లలకు కలిగే ఇబ్బందులు నష్టాలను వివరించారు. సినిమాల ప్రభావాల వల్ల కొంతమంది చిన్న వయసులోనే పెడదారి పడుతూ జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పచుకొని వాటి సాధన కోసం



ముందు కొనసాగాలన్నారు. . 1098 చైల్డ్ హెల్ప్ లైన్ మెంబెర్ సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ 1098 టోల్ ఫ్రీ నెంబర్ ను కంప్లైంట్స్ కోసం వినియోగించుకోవాలని , నేరుగా చిన్నారుల సమస్యలను తెలియజేయవచ్చని చెప్పారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ చూపాలని , మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం సుఖసంతోషాలతో ఉంటుందని , తద్వారా ఆరోగ్య సమాజం నిర్మించ బడుతుంద న్నారు. పి హెచ్ సి ల లో మహిళలు క్రమంగా హెల్త్ చెకప్ లు చేయించుకోవాలని సూచించారు. . ఈ కార్యక్రమం లో . వార్డ్ ఆఫీసర్ చంద్ర హాస్, బి సి సతీష్,1098 మెంబెర్ సాయి, స్వప్న, అంగన్వాడీ టీచర్స్ , ఆర్ పి ఎస్ మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. మహిళా గ్రూపు సభ్యులకు చీరలు పంపిణీ చేసిన మాసం గణేష్... 39వ డివిజన్ పరిధిలోని భారతరత్న, శ్రీనిధి, మహాత్మ మహిళా సమాఖ్య సభ్యులకు మంగళవారం రోజున ఇందిరమ్మ చీరలను కార్పొరేటర్ మాసం గణేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సివో సునీత, ఆర్.పి మానుకోట సునీత, రమ, రాధా , లక్ష్మీ శారద లతో పాటు ఆయా మహిళ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్

ప్రజా దివాస్



: సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రిలో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (పిడియాట్రీషియన్)గా పనిచేస్తున్న డాక్టర్ శేషు పద్మనాభరావును జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి డిప్యుటేషన్‌పై పంపవద్దని అభ్యర్థన .సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్, అలీపూర్ నివాసి మొహమ్మద్ ఖాజా పాషా అను నేను మనవి చేయునది ఏమనగా, గతంలో జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో పనిచేసి, ప్రస్తుతం పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రికి బదిలీ అయిన డాక్టర్ శేషు పద్మనాభ రావు గతంలో పదవికి దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడ్డారు. తప్పుడు మెడికల్ రిపోర్టులు సమర్పించి ఆరోగ్యశ్రీ నిధులను కాజేశారు. ఉన్నతాధికారుల అధికారుల అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారని నేను లోకా యుక్త లో ఫిర్యాదు చేసాను. వివిధ ఆరోపణలు ఎదుర్కొన్న ఆయనకు తిరిగి జహీరాబాద్ ఆసుపత్రికి డిప్యుటేషన్‌పై పంపవద్దని కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. : మొహమ్మద్ ఖాజా పాషా అలీపూర్ నివాసి,జహీరాబాద్

# వేం వాసుదేవ రెడ్డిని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు



ప్రజా దివాస్

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సన్నిహితులు వేం వాసుదేవ రెడ్డి అనారోగ్యానికి గురై హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో ఉన్న బ్రినోవా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర సన్నిహితులు కూసం శ్రీనివాసులు తదితరులతో కలిసి వెళ్లి వాసుదేవ రెడ్డిని పరామర్శించి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



ప్రజా దివాస్

మంగళవారం సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామంలో మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా అంగన్వాడి భవనాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, బాలల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల విద్యాభివృద్ధికి, గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో కీలకమని తెలిపారు.ప్రీ ప్రైమరీ స్కూల్ లు ఏర్పాటు చేయబోతున్నామని, డైట్ చార్జెస్ పెంపు, అత్యాధునిక విద్యా ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.పిల్లలకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు అందించే దిశగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

# సెయింట్ పాల్ స్కూల్లో ఉచిత వేసవి క్రికెట్ శిబిరం సందర్శన

ప్రజా దివాస్





ఆర్మూర్ లోని మామిడిపల్లి మున్సిపల్ పరిధిలోని సెయింట్ పాల్ హైస్కూల్లో నిర్వహించబడుతున్న ఉచిత వేసవి క్రికెట్ శిబిరాన్ని సోమవారం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధికారులు సందర్శించారు. సెయింట్ ఫాల్స్ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ శిబిరానికి మద్దతుగా ఔత్సాహిక క్రికెటర్లను ప్రేరేపించేందుకు వారు క్రికెట్ పరికరాలు, కిట్లను ఉదారంగా అందజేశారు. యువ క్రీడా ప్రతిభను పెంపొందించడంలో వారి ప్రోత్సాహం, మద్దతు, విలువైన సహకారం అందించినందుకు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శిబిరానికి మద్దతుగా ఔత్సాహక క్రికెటర్లను ప్రేరపించేందుకు క్రికెట్ పరికరాలు సందర్శించిన వారిలో క్రికెట్ అసోసియేషన్ అధికారులు కార్యదర్శి వెంకట్రెడ్డి, కోశాధికారి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ బాధ్యతలు స్వీకరించిన కొండం రాజిరెడ్డి



ముస్తాబాద్/మే 26 ప్రజా దివాస్

సిరిసిల్ల నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ గా కొండం రాజిరెడ్డి పలువురు డైరెక్టర్ల వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించారు

# భద్రకాళి భూ నిర్వాసితులకు అండగా ప్రభుత్వం,మొదటి నెల జీతం చెల్లింపు

- మొదటి నెల జీతం అందజేసిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి
- న్యూ శాయంపేటలో డబుల్ బెడ్రూం ఇళ్లు, భద్రకాళి బండ్‌లో ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం
- 17 నిర్వాసిత కుటుంబాలకు మొదటి నెల వేతన నగదు పంపిణీ



ప్రజా దివాస్

భద్రకాళి దేవాలయ మాడవీధుల నిర్మాణం కోసం తమ భూములను స్వచ్ఛందంగా అప్పగించిన 17 నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ పూర్తి స్థాయిలో అండగా నిలిచింది. రెండు నెలల క్రితం న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలను కుడా కార్యాలయంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ కలెక్టర్ కుడా వైస్ ఛైర్మన్ ఛాహత్ బాజ్ పేయి కలిసి లక్కీ డ్రా ద్వారా అత్యంత పారదర్శకంగా కేటాయించిన సంగతి తెలిసిందే. ఆ ఇళ్ల కేటాయింపుతో పాటుగా, గత నెలలోనే ఆయా కుటుంబాల్లోని ఒకరికి భద్రకాళి బండ్ ప్రాజెక్టులో ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రభుత్వం వారికి ఆర్థిక భరోసానిచ్చింది. ఈ నేపథ్యంలో, ఉద్యోగంలో చేరి విజయవంతంగా మొదటి నెల పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బుధవారం కుడా కార్యాలయంలో మొదటి నెల జీతాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,పీవో అజిత్ రెడ్డి కలిసి లబ్ధిదారులకు మొదటి నెల వేతన నగదును స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఇల్లు, ఉద్యోగంతో పాటు మొదటి నెల జీతం కూడా సకాలంలో చేతికి అందడంతో ఆ 17 నిర్వాసిత కుటుంబాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు పునరావాసంతో పాటు ఉపాధి కల్పించి ఆదుకున్నందుకు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు మరియు కుడా అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళల అభ్యున్నతికి కృషి

-మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం

-మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

ప్రజా దివాస్

మహిళల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దముప్పారం,రామానుజపురం, గున్నేపల్లి,దంతాలపల్లి,బీరిశెట్టిగూడెం గ్రామాల్లో రు .10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన 1 మండల సమాఖ్య ,9 మహిళ సమాఖ్య భవనాలతో పాటు పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు నూతన సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నూతన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుంది అన్నారు. మహిళలు ఆత్మగౌరవంగా ఉండాలని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తుంది అన్నారు. నిరుపేదల సొంతింటి కల సహకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్, పిఏసిఎస్ చైర్మన్ రాము గౌడ్, సర్పంచులు కందిమల్ల భరత్ బాబు, అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి,పొన్నాల ప్రణవి ,పొన్నోటి బాలాజీ,జెట్టి మహేశ్వరి -ఆజాద్ చంద్రశేఖర్, నాయకులు గురుపాల్ రెడ్డి,లింగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి,కసిరెడ్డి నవీన్ రెడ్డి, కొడుపుగంటి హరికృష్ణ, నెమ్మది యాకయ్య, దుండి వెంకటేశ్వర్లు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్, మల్లం శ్రీను,యాకయ్య,రాములు,బొల్లు వీరన్న, పడిదం లింగన్న, మహిళా నాయకురాలు గిర్వాణి, మండల మహిళా అధ్యక్షురాలు కవిత, సీసీ బీముడు,అధికారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లాలో ఘనంగా నేషనల్ పైలెట్ డే వేడుకలు

- ధైర్యసాహసాల ప్రతీకలైన పైలెట్లకు వరంగల్‌లో ప్రత్యేక వందనాలు.
- ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్...
- 108 పైలెట్ల సేవలు అపారమని జిల్లా మేనేజర్ భరత్‌కుమార్ ప్రశంస...

ప్రజా దివాస్

వరంగల్ జిల్లాలో నేషనల్ పైలెట్ డే వేడుకలను 108 ఎమర్జెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా మేనేజర్ భరత్‌కుమార్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆడిటర్ ఫకీర్ దాస్ హాజరై పైలెట్ల సేవలను సత్కరించారు. 108 సేవల్లో పనిచేస్తున్న పైలెట్లు సముదాయంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ భరత్‌కుమార్ మాట్లాడుతూ, ప్రమాద సమయంలో అత్యంత వేగంగా స్పందించి సంఘటన స్థలానికి చేరుకునే వారు పైలెట్లేనని, ప్రాణాలను కాపాడడంలో వారి సేవలు అమూల్యమని అన్నారు. పర్వత ప్రాంతాలు, కుంటలు, అటవీ మార్గాల వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ అంబులెన్స్‌ను నడిపి రోగులను ఆసుపత్రికి తరలించడం వారి ధైర్య సాహసాలకు నిదర్శనమని పేర్కొన్నారు. పైలెట్ల సేవలకు సమాజం ఎల్లప్పుడూ ఋణపడి ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథి ఫకీర్ దాస్ కూడా పైలెట్ల కృషిని అభినందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వారు ప్రాణాలను పణంగా పెట్టి చేసే సేవలు నిజమైన మానవతా ధర్మానికి నిదర్శనమని చెప్పారు.వేడుకల చివర్లో పైలెట్లు మరియు సిబ్బంది కలిసి కేక్ కట్ చేసి నేషనల్ పైలెట్ డేను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు పైలెట్లు, ఎమర్జెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.







# ప్రభుత్వ శీఏర్పడ్డ రెండు సంవత్సరాలకె ఆడ బిడ్డలు రోడ్డెక్కే పరస్థితి ఏర్పడినది

- వి వో ఏ ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
- వి వో ఏ లు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన బిజెపి పార్టీ

ప్రజా దివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వి వో ఏ లు వారి సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు అశ్వారావుపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు తంబళ్ల రవి బీజేపీ పార్టీ తరుపున మద్దతు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా వి వో ఏ లు నిరసన తెలియజేస్తున్న కూడా ఏ అధికారికి చలనం లేదని,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని గాలికి వదిలేశారాని,గత ప్రభుత్వం బీ ఆర్ ఎస్ పార్టీ పాలించిన విధంగానే కాంగ్రెస్ పార్టీ పాలన ఉందని...గత ప్రభుత్వంకి ఆడ బిడ్డల ఉసురు తగిలి ఫామ్ హౌస్ కె పరిమితం అవ్వాల్సి వచ్చింది అని,రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కూడా అదే అవుతుందని,ఈ రెండేండ్లలోనే విపరీతమైన వ్యతిరేకత మూట కట్టుకున్నది,పని చేయించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వారిని చిన్న చూపు చూడడం సరికాదని,వెంటనే వి వో ఏ ల డిమాండ్లను పరిష్కరించకపోతే వారితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు ఉడతనేని విశ్వేశ్వరరావు,గుడా ముత్యాలరావు,దొడ్డ సతీష్,కారం రత్నకుమారి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

